# సిరులు మరియు సంపదలు

## పాఠము - **11**

(*5, 6, మరియు 7 పుటలు త్రిప్పి పంపవలెను*)

'ఈ లోక సంబంధమైన సిరిసంపదలు, ధనము పట్ల నా ఆశ ఆసక్తి ఏలాగు వుండవలెను?'

నేటి మన జీవిత విధానములో సిరిసంపదల పట్ల మనకు వున్న వ్యామోహము మనకు ఒక గొప్ప శోధనగా నున్నది. మన కలిమి విస్తరించుట, మన ఆస్తి అంతస్తులు ఎక్కువగుట మాత్రమే మన జీవితములో జయమని తలంచుటకు మనము తొందర పడుచున్నాము. అయితే, నిజానికి ఒక మనుష్యునికి కలుగు జయము, ఆ మనష్యుని జీవితములో దేవుని సంకల్పమును నెరవేర్చుటయేనని గత పాఠములో నేర్చుకొంటిమి.

దేవుని వాక్యమైన బైబిలు గ్రంధము ఈ లోక సంపదల పట్ల మనకుండవలసిన అవగాహన (దృక్పధము), ఆశ, ఆసక్తి గురించి స్పష్టముగా తెలియజేయుచున్నది. బైబిలు గ్రంధము లోని జ్ఞాన వాక్యములు వెలుగులో, దేవుడు ఏ విధముగా మనము ఈ లోక సంపదల పట్ల వ్యవహరింపవలెనని కోరుచున్నాడో తెలిసికొనుట ఈ పాఠము యొక్క ముఖ్యాంశము.

**I.** దేవుని సంతోష పరచుటకు నీవు ధనికుడవైనను పేదవైనను దేవుని దృష్టిలో సమానము.

(అ) చాల ప్రాముఖ్యమైన ఈ సంగతిని గ్రహించవలెను. నీ ఆత్మీయ పరిస్థితి నీ సిరిసంపదల ఎక్కువ తక్కువలను - బట్టి లెక్కించబడదు. దేవుని వాక్యము బైబిలునందు, దేవుడు వారి వారి కలిమి లేములనుబట్టి గద్దించలేదు, కాని సిరిసంపదలు పట్ల వారికున్న హృదయస్థితిని బట్టి వారికి తీర్పు తీర్చినాడు.

(ఆ) దేవుని వాక్యము 'బైబిలు' ధనము సమస్తమైన

కీడులకు మూలమని చెప్పలేదు కాని, దేవుని వాక్యములో 'ధనాశ' సమస్తమైన కీడులకు మూలమని చెప్పబడినది. Iతిమోతి 6:10

(ఇ) బైబిలు లోని అనేక దైవజనులు ధనవంతులుగా నుండిరి.

(1) సొలోమోను చరిత్ర అంతటిలో ధనవంతుడు, కాని ఈ విషయములో అతడు సారాంశముగా చెప్పినది గమనించవలయును. ప్రసంగి 12:13-14

(2) యోబు ఆ దినములలో చాల ధనవంతుడు. అయితే అతడు ఆస్తి ఐశ్వర్యమును కోల్పోయినప్పుడు అతని హృదయ స్థితిని గమనించవలసినది. యోబు 1:20-22

(3) మన ప్రభువైన యేసు క్రీస్తు కూడ అనేకమంది ధనవంతుల ఉపచారమును పొందినవాడు. లూకా సువార్త 8:1-3, యోహాను 12:3

**II** ఏఏ పరిస్థితులలో ఈ సిరిసంపదలు లేక ధనము మనకు, దేవునికి వున్న సంబంధమును చెరుపగలవు?

(అ) దేవుని యందు నమ్మకముంచుటకు మారుగా ధనము నందు నమ్మికయుంచుట. మార్కు 10:23-27, సామెతలు 11:4-28

(ఆ) నీకున్న పరలోక ధనము కన్న ఈలోక ధనమును ఎక్కువగా ఆపేక్షించుట. మత్తయి 6:19-21, కొలస్సి 3:1-4

(ఇ) ఈ లోకపు సిరిసంపదలు, నీ ఆత్మీయ స్థితికి గాని, వేరొకని ఆత్మీయ స్థితికి గాని, దేవుని ఆశీర్వాదములకు గాని, కొలబద్ద అని తలంచినపుడు.

లూకా సువార్త 12:15, Iసమూయేలు 16:7

(ఈ) విస్తారమైన ధనమును సంపాదించుటయే నీ జీవిత ధ్యేయమైనప్పుడు.

సామెతలు 23:4, ప్రసంగి 5:10-12

(ఉ) నీ నిత్య జీవితావసరముల కొరకు దేవుని యందు నమ్మికయుంచుటకు బదులుగా నీ సామర్థ్యము మీద నమ్మికముంచినపుడు.

ఫిలిప్పి 4:19, ద్వితియోపదేశకాండము 8:10-18

(ఊ) ఈ సిరిసంపదలు నీ దృష్ఠిని శాశ్వతమైన వాటిపైకాక తాత్కాలికమైన ప్రయోజనములపై మళ్ళించినపుడు. II కొరింధి 4:18

**III** ఈ సిరిసంపదలపై సరియైన దృక్పధమును ఏలాగు అలవరచు కొనగలను?

(అ) మొట్టమొదటిది - నీకున్న దానియందు సంతృప్తి కలిగియుండుట (సరిగా గ్రహించు, సంతృప్తి అనగా నీకున్న దానిని సణుగులతో అంగీకరించుట కాదు. దేవుడిచ్చినది కొంచమైనను, అది దేవుని ఆశీర్వాదమని భావించి సంతోషముతో అంగీకరించుట.

(1) మనము మనకు కలిగినవాటితో తృప్తి పొంది యుండవలెను.

హెబ్రి 13:5, Iతిమోతి 6:8

(2) మనమున్న స్థితిలో ప్రభువునందు నమ్మికముంచి తృప్తి పొంది యుండవలెను. ఫిలిప్పి 4:11 (పరిశుద్ధుడైన పౌలు ఈమాటలు వ్రాసినప్పుడు జైలునందున్నాడని గమనించండి)

(ఆ) సిరిసంపదలకన్న విలువైనది ప్రాముఖ్యమైనవి, డబ్బుతో కొనలేమని గ్రహించవలెను.

| | |
|---|---|
| 1. జ్ఞానము | సామెతలు 16:16 |
| 2. నీతి గల జీవితము. | సామెతలు 28:6,16:8,37:16 |
| 3. సుఖ నిద్ర. | ప్రసంగి 5:12 |
| 4. దేవుని వాక్యము | కీర్తనలు 119:14,72,127 |
| 5. మంచి ఆరోగ్యము. | లూకా 8:43 |
| 6. నెమ్మది మరియు సమాధానము | ప్రసంగి 4:6, సామెతలు 15 : 16, 17 : 1 |

(ఇ) దేవుడు నిన్ను ధనధాన్యములతో ఆశీర్వదించినపుడు నీ దేవుని నీవు మరువ కూడదు. ద్వితి 6:10-12, సామెతలు 30:7-9, ప్రకటన 3:17

(ఈ) దేవుడు నీ ఐశ్వర్యమును తీసివేసిన యెడల దేవునితో నీ సంభంధము మారకూడదు. యోబు 1:20,22

(ఉ) ఇతరుల సంపదలను చూచి అసూయ పడకూడదు.

కీర్తన 49:16-17, నిర్గమ 20:12

(ఊ) త్వరిత గతిని ధనవంతుడవు కావలెనన్న తలంపులను, మార్గములను వీడవలెను. సామెతలు 20:21,28:20,22

(ఎ) చివరిదిగా, వార్తా ప్రసారా సాధనాల మరియు మనకు కలిగియున్న అలవాట్లు, మనకు ధన సంపాద్యము చేయవలెనన్న చెడు తలంపులను కలిగించుచున్నది. కావున నీ జీవితములో నీ ఆశ ఆశక్తి శారీరకమైనవి, ఈ లోక సంబంధమైనవి కాక ఆత్మీయమైనవిగా వుండుటకు జాగ్రత్త పడుము.

**IV** సిరిసంపదలను సంపాదించుటలోను, వినియోగించుటలోను సమతూల్యమైన అవగాహన కలిగియుండవలెను.

(అ) సామెతలు 11:1లో 'దొంగత్రాసు దేవునికి హేయము' అని చెప్పబడినది.

(1) 'ఏమి తిందుమో, ఏమి త్రాగుదుమో' అని చింతపడవద్దని మత్తయి 6:25-34 లో సెలవిచ్చిన బైబిలు గ్రంధము Iతిమోతి 5:8 నందు 'ఒకడు తన ఇంటివారిని సంరక్షింపక పోయిన యెడల వాడు అవిశ్వాసి కన్న చెడ్డవాడు' అని సెలవిచ్చినది.

2. మరియు అదే బైబిలు గ్రంథము నందు 'ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము' Iతిమోతి 6:10 నందు మరియు 'పనివాడు తన ఆహారమునకు పాత్రుడు' అనియు మత్తయి 10:10 నందు సెలవిచ్చినది.

(ఆ) ఇవన్నియు పరస్పర విరుద్ధమైన సిద్ధాంతములు కావు గాని, మన సిరి సంపదలను శ్రేష్ఠమైన రీతిలో సంపాదించుటకు మరియు వినియోగించుటకు కావలసిన సమతుల్యము చేకూర్చుటకు చెప్ప బడిన హిత బోధలు.

**V** కీలక ప్రశ్నలు

(అ) దేవుడు నా కొరకు ఏమి సమకూర్చును

(1) దేవుడు నీ అక్కరలన్ని తీర్చును

మత్తయి 6:25-34, ఫిలిప్పి 4:19

(2) ఆ అక్కరలన్ని శారీకమైనవి మరియు ఆత్మీయమైనవి

(3) నీ అక్కరలకును, ఆశలకును గల బేధమును గుర్తించవలెను.

ఈ బేధమును గుర్తించుట చాల కష్ఠమైన పని. ప్రస్తుత సమాజ పరిస్థితులలో మరి కష్ఠమైన పని. దేవుని వాక్యము యొక్క సహాయముతో ఈ బేధమును గుర్తించుటకు సాధ్యపడును.

అ. అక్కరలు : యాకోబు 2:15-16, హెబ్రి 4:15-16, మార్కు 2:25

ఆ. ఆశలు : కీర్తన 23:1, సామెతలు 13:25, ఫిలిప్పి 4:11, యాకోబు 1:4

గమనించవలసిన విషయములు

నీ పేరు :

1. నీ కున్న ధనము, సిరిసంపదలను బట్టి దేవుడు నీ యందు సంతోషించు చున్నాడనుకొనుచున్నావా? (క్లుప్తముగా వివరించుము)
2. I తిమోతి 6:10 నుండి మనుష్యుడు వానికి వున్న ధనమును గూర్చి ఏమి నేర్చుకొన్నావు?
3. దేవుని వాక్యము బైబిలు గ్రంథమునందు ఇద్దరు ధనవంతులున్నారు. ఇతరులకు లేని విధముగా వారికి ధనము పట్ల అభిప్రాయములున్నవి. వారి అభిప్రాయములలో నున్న వ్యత్యాసము ఎట్టిది?
   అ. సొలోమోను
   ఆ. యోబు
4. నీ దేవునికి నీకు మధ్య రాగల సిరిసంపదలు కలుగజేయు 5 పరిస్థితులను వ్రాయుము. ప్రతిదానికి దేవుని వాక్యమును ఉదహరించుము.
5. ఈ లోక సిరిసంపదల విషయమై నీవు అలవరచు కొనవలసిన ముఖ్యమైన అభిప్రాయము ఏది?

6. ఈ క్రింద ఇవ్వబడిన వాక్యముల ద్వార ఏవిధమైన అభిప్రాయము మనకుండవలెను.
   1. హెబ్రి 13:5,    2. Iతిమోతి 6:8,   3. ఫిలిప్పి 4:11
7. ధనము మరియు సిరిసంపదలతో కొనలేనివి, దేవుడు మాత్రమే ఇవ్వగలిగిన ఆరు (6) విషయములను తెలియజేయుము.
8. సిరిసంపదలు గురించి మనకు ఉండవలసిన 5 నిశ్చితాభిప్రాయములను తెలుపవలసినది.
9. దేవుడు నీ అక్కరలన్ని తీర్చును, కాని నీ ...... తీర్చకపోవచ్చును.
   నీ అక్కరలు ............... మరియు ..................
   ఉదహరణలను ఇచ్చి వాటిని వాక్యముతో జత చేయుము. మరియు నీ స్వంత అనుభవము నుండి కూడ కొన్ని ఉదహరణలను తెలియజేయుము.
   అక్కరలు
   ఆశలు
10. ఈ పాఠము యొక్క ముఖ్య ఉద్దేశ్యమును క్లుప్తముగా వివరించుము.

ముఖ్యమైన కంఠత వాక్యములు (పేజి వెనుక వ్రాయుము)

ఫిలిప్పి 4:11, ఫిలిప్పి 4:19, కొలస్సి 3:2

అవును/కాదు

1. మనకు ఈ లోక అవసరముల కొరకు కావలసిన సదుపాయములున్నచో, మనకు సంతృప్తి కలుగునని సామాన్యముగా తలంచుచున్నాము. ఇది సత్యమా కాదా?
2. దేవుడు వారిని ఆశీర్వదించి ఐశ్వర్యమిచ్చినాడు గనుక, దేవుడు ధనవంతుల యందు సంతోషించును.
3. ధన సంపాదన కొరకు ధనవంతులు దేవుని నీతిని అతిక్రమించినారు.
4. వ్యక్తిగా నీ సామర్ధ్యము నీకున్న ధనమును బట్టి కొలువబడుచున్నది.

ఈ పాఠము మీద గాని ఈ సిరి సంపదలు, ధనము అను ఈ అంశము పై గాని ఏవైన ప్రశ్నలున్నచో తెలుపవలెను.